ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 29.01.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆపరేషన్ సిందూర్ - దేశ బలాన్ని, సాయుధ దళాల పరాక్రమాన్ని, స్వదేశీ ఆయుధాల పురోగతిని ప్రపంచానికి తెలియజెప్పిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు పార్లమెంట్‌లో 2025-26 ఆర్థిక సర్వేను ప్రవేశపెడతారు.
3. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల ముగింపును సూచించే 'బీటింగ్ రిట్రీట్' కార్యక్రమం ఈరోజు న్యూఢిల్లీలోని విజయ్ చౌక్‌లో జరుగుతుంది.
4. విశాఖపట్నంలో నిన్న రాత్రి జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత్ - న్యూజిలాండ్ చేతిలో 50 పరుగుల తేడాతో ఓటమి పాలైంది.

--------------------------

**PM - NCC**

ఆపరేషన్ సిందూర్ - దేశ బలాన్ని, సాయుధ దళాల పరాక్రమాన్న, స్వదేశీ ఆయుధాల పురోగతిని ప్రపంచానికి తెలియజెప్పిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన వార్షిక **NCC** - **PM** ర్యాలీలో ప్రసంగిస్తూ మోదీ... ప్రస్తుతం ఆధునిక కాలంలో యుద్ధాలు కేవలం సరిహద్దులకు, తుపాకుల వినియోగానికి మాత్రమే పరిమితం కాకుండా, సైబర్, సమాచార కోడ్‌లతో కూడా పోరాడుతున్నాయని అన్నారు. కరియప్ప పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో ఎన్‌సిసి ప్రదర్శించిన ప్రత్యేక ఆపరేషన్ సిందూర్-నేపథ్య శకటాన్ని తిలకించిన ప్రధాన మంత్రి - జాతీయ భద్రత కోసం ఎన్‌సిసి క్యాడెట్లు చేసిన ప్రయత్నాలను

ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో 75 వేలకు పైగా ఎన్‌సిసి క్యాడెట్లు దేశవ్యాప్తంగా స్వచ్ఛందంగా పనిచేశారు, పౌర రక్షణ, ఆసుపత్రులు, విపత్తు నిర్వహణ, సమాజ సేవలలో అవిశ్రాంతంగా పనిచేశారు. ఎన్‌సిసి అందించే శిక్షణ కేవలం పరేడ్ మైదానానికే పరిమితం కాదని, కష్ట సమయాల్లో దేశం కోసం పూర్తి శక్తితో పనిచేయడానికి క్యాడెట్లకు "నేషన్ ఫస్ట్" అనే స్ఫూర్తినిస్తుందని ప్రధానమంత్రి అన్నారు.

**S/B – PM MODI**

**NSD**

**-----------------------**

**ECONOMIC SURVEY**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు పార్లమెంట్‌లో 2025-26 ఆర్థిక సర్వేను ప్రవేశపెడతారు. ఆర్థిక సర్వే అనేది దేశ ప్రస్తుత ఆర్థిక పరిస్థితి, భవిష్యత్ దృక్పథంపై ఒక సమగ్ర సమీక్ష. 2026-27 కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం ప్రవేశపెడతారు. బడ్జెట్ సమావేశాల మొదటి దశ వచ్చే నెల 13వ తేదీ వరకు జరుగుతుంది. రెండవ దశ - మార్చి 9 నుండి ఏప్రిల్ 2 వరకు జరుగుతుంది. బడ్జెట్ సమావేశాలలో మొత్తం 30 సార్లు సభ సమావేశమవుతుంది.

**NSD**

**-----------------------**

**INDIA-UAE FOOD PARTNERSHIP**

ప్రపంచ ఆహార ఆర్థిక వ్యవస్థలో పెరుగుతున్న భారత్ పాత్ర, UAE తో భాగస్వామ్యం గురించి గల్ఫ్ ఫుడ్ ప్రపంచ ఆర్థిక సదస్సులో ప్రస్తావించారు. సీనియర్ ప్రభుత్వ అధికారులు, పరిశ్రమ నాయకులు ఆహార, పానీయాల రంగంలో ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేయడం గురించి చర్చించారు. ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యదర్శి అవినాష్ జోషి భారత-కేంద్రీకృత సమావేశంలో కీలక ప్రసంగం చేస్తూ - విలువ ఆధారిత ఆహార ప్రాసెసింగ్, సరఫరా UAE తో సహకారాన్ని విస్తరించడంపై ప్రపంచ ఆహార నాయకుడిగా భారత్

ఆవిర్భావాన్ని తెలియజెప్పారు. భారతీయ ఆహార ఉత్పత్తులకు పెరుగుతున్న ప్రాంతీయ డిమాండ్, ఆవిష్కరణ ఆధారిత వృద్ధిపై దేశం దృష్టి పెట్టడం వల్ల ఉత్పన్నమయ్యే అవకాశాలను ఆయన ప్రస్తావించారు.

**NSD**

**------------------------**

**PM-AYUSH FINAL**

సమగ్ర ఆరోగ్య సేవలను అందించేందుకు దేశవ్యాప్తంగా సుమారు 12 వేల ఆయూష్ ఆరోగ్య, వెల్నెస్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. కేరళలోని ఆర్య వైద్య శాల ఛారిటబుల్ హాస్పిటల్ శతాబ్ది ఉత్సవాలను ఉద్దేశించి ప్రసంగిస్తూ మోదీ... ఈ సంస్థ తన 125 ఏళ్ల ప్రయాణంలో ఆయుర్వేదాన్ని ఒక శక్తివంతమైన చికిత్సా విధానంగా నిలిపిందని కొనియాడారు. ఆయుర్వేదం తరతరాలుగా ప్రజలకు ఉపయోగపడుతూ, వారి ఆరోగ్యాన్ని కాపాడుతోందని చెప్పారు. విదేశీయులు భారతదేశంలోని ఆయుర్వేద, సాంప్రదాయ వైద్య సదుపాయాలను సులభంగా పొందేందుకు 'ఆయుష్ వీసా' ఎంతో సహాయపడుతోందని అన్నారు. భారతీయ సాంప్రదాయ వైద్యం ప్రపంచవ్యాప్తంగా విస్తరించేందుకు ప్రభుత్వం 'ఆయుష్ ఎగుమతి ప్రోత్సాహక మండలి'ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. 2014లో 3 వేల కోట్ల రూపాయలుగా ఉన్న ఆయుష్, హెర్బల్ ఉత్పత్తుల ఎగుమతులు, ఇప్పుడు 6 వేల 500 కోట్ల రూపాయలకు చేరాయని వెల్లడించారు.

**S/B – PM MODI**

**NSD**

**------------------------**

**BEATING RETREAT 2026**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకల ముగింపును సూచించే 'బీటింగ్ రిట్రీట్' కార్యక్రమం ఈరోజు న్యూఢిల్లీలోని విజయ్ చౌక్‌లో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు కేంద్ర మంత్రులు

హాజరవుతారు. భారత సైనిక, నావికా, వైమానిక దళం, కేంద్ర సాయుధ దళాల బృందాలు ఈ కార్యక్రమంలో బ్యాండ్ ప్రదర్శనలను ఇస్తాయి. భారతీయ ఘనమైన సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా, ఈ ఏడాది విజయ్ చౌక్ వద్ద అతిథుల కోసం ఏర్పాటు చేసిన సీటింగ్ ఎన్‌క్లోజర్లకు భారతీయ సంగీత వాయిద్యాల పేర్లను పెట్టారు.

**NSD**

**-----------------------**

**AJIT PAWAR - FUNERAL**

నిన్న విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ అంత్యక్రియలు ఈరోజు ఉదయం 11 గంటలకు పూణే జిల్లాలోని బారామతిలో ప్రభుత్వ లాంఛనాలతో జరుగుతాయి. పవార్ అంత్యక్రియలకు హాజరు కావడానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు బారామతికి వెళ్తారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, రాష్ట్ర మంత్రివర్గ సభ్యులు కూడా అంత్యక్రియలకు హాజరవుతారు. ముఖ్యమంత్రి ఫడ్నవీస్ మూడు రోజుల రాష్ట్ర సంతాప దినాలు ప్రకటించారు.

**NSD**

**-----------------------**

**MEDARAM JATARA**

తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన చారిత్రాత్మక మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరలో నిన్న సాయంత్రం తొలి కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. అమ్మవారు సారలమ్మ పవిత్ర గద్దెల వద్దకు విచ్చేయడంతో జాతరలోని ప్రధాన కార్యక్రమాలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఆధ్యాత్మిక శోభతో, సాంప్రదాయ ఆచారాల నడుమ, అమ్మవారిని కన్నెపల్లి నుండి మేడారానికి తీసుకువచ్చారు. కన్నెపల్లి ఆలయంలో సాంప్రదాయ పూజారులు నిర్వహించిన గిరిజన ఆచారాలతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

**NSD**

**-----------------------**

**CRICKET- T20**

విశాఖపట్నంలో నిన్న రాత్రి జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత్, న్యూజిలాండ్ చేతిలో 50 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 215 పరుగులు చేసింది. అర్ష్ దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. లక్ష్యాన్ని చేధించే దిశగా బ్యాటింగ్ చేపట్టిన భారత జట్టు 18.4 ఓవర్లలో 165 పరుగులకే ఆలౌట్ అయింది. కాగా ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ 3-1తో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఐదవది, చివరి మ్యాచ్ ఆదివారం తిరువనంతపురంలోని గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంలో జరగుతుంది.

**NSD**

-----------------------

**IMD WEATHER**

ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్‌లలో ఈరోజు దట్టమైన పొగమంచుతో కూడిన చలిగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. బీహార్, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో కూడా దట్టమైన పొగమంచు కమ్ముకుంటుందని పేర్కొంది. జమ్మూ, కాశ్మీర్, లద్దాఖ్, గిల్గిట్, బాల్టిస్తాన్, ముజఫరాబాద్‌లలో కూడా ఇలాంటి పరిస్థితులే ఉంటాయని తెలిపింది.

**NSD**

-----------------------

**SHUKLA** **MP-I**

**29.01.2026**

**PM - NCC**

Prime Minister Narendra Modi has said that Operation Sindoor reaffirmed India's strength and the valour of its armed forces, and demonstrated the advancement of indigenous weapons. Addressing annual NCC PM Rally in New Delhi, he said, in modern warfare, battles are not just

restricted to borders or use of tanks or guns, but they are also being fought in codes and clouds, referring to cyber and information warfare. Taking note of a special Operation Sindoor-themed tableau presented by the NCC during the event held at the Cariappa Parade Ground, Prime Minister appreciated the efforts made by NCC cadets for national security. During the operation, more than 75 thousand NCC cadets had volunteered across the country, working tirelessly in civil defence, hospital management, disaster relief and community services. Mr Modi underlined the contributions of the NCC cadets during Operation Sindoor, whether in supporting the armed forces, organising blood donation camps, and providing first-aid services. Prime Minister said, the training imparted by the NCC is not just limited to a parade ground, but it also instils the spirit of "Nation First", which inspires cadets to work with full strength for the country in difficult times. Mr Modi also raised the issue of obesity among youth, citing studies that suggest one in three people in India may suffer from obesity in the future.

**PTI/0558**

**SHUKLA MP-I 29.01.2026**

**AJIT PAWAR - FUNERAL**

The last rites of Maharashtra Deputy Chief Minister Ajit Pawar will be performed with full state honours at Baramati in Pune district at around 11 am today. Pawar died in a plane crash yesterday. Union Home Minister Amit Shah will visit Baramati today to attend Pawar's funeral. Maharashtra Chief Minister Devendra Fadnavis and members of the state cabinet will also be present at the funeral.

Maharashtra government has announced public holiday following the death of the Deputy Chief Minister, whose chartered aircraft crashed while attempting to land at Baramati Airport yesterday morning.

All schools will remain closed till tomorrow as a mark of respect. Chief Minister Fadnavis has declared a three-day state mourning during which all government offices and educational institutions will remain shut. The national flag is flying half-mast atop government buildings in the state.

**CB/ANKITA/NIVEDITA/MUMBAI/MADHAV JAYBJAYE/PUNE/MAIL/0530**

**SHUKLA** **MP-I** **29.01.2026**

**ECONOMIC SURVEY**

Finance Minister Nirmala Sitharaman will table the Economic Survey 2025-26 in Parliament today. The document is prepared by the Finance Ministry's Department of Economic Affairs under the guidance of the Chief Economic Advisor. The Economic Survey is a comprehensive review of the country's current economic state and future outlook.

Union Budget 2026-27 will be presented on Sunday. The first phase of the budget session will be held until 13th of next month. The second phase will take place from 9th March to 2nd April. There will be 30 sittings during the Budget Session.

**CB/Anand/Bhupendra/Suparna/0446**

**BAIG: MS** **NP-I** **28.01.2026**

**NT.BEATING RETREAT 2026**

Beating Retreat ceremony, marking the culmination of the 77th Republic Day celebrations, will be held tomorrow at Vijay Chowk in New Delhi.

President Droupadi Murmu, Vice-President C.P. Radhakrishnan, Prime Minister Narendra Modi and Union Ministers will attend it. The ceremony will feature bands from the Indian Army, Navy, Air Force and Central Armed Police Forces.

This year, the seating enclosures at Vijay Chowk have been named after Indian musical instruments, highlighting the country's rich cultural heritage.

**<><>CB/PRIYA/ISHANI/0143**

**SHUKLA** **MP-II**
**29.01.2026**

**CRICKET- T20**

In men's cricket, India suffered a 50-run defeat against New Zealand in the fourth T20 International of the five-match series at Visakhapatnam last night.

Put into bat first, visitors posted 215 runs for seven wickets in their stipulated 20 overs with the help of Tim Seifert's 62 off 36 and Devon Conway's 44 off 23 balls. For hosts, Arshdeep Singh and Kuldeep Yadav picked up two wickets each.

In reply, India were bowled out for 165 in 18.4 overs, despite a quick 65 off 23 balls by Shivam Dube and 39 off 30 balls by Rinku Singh. New Zealand skipper Mitchell Santner claimed three wickets.

Tim Seifert was adjudged player of the match.

Despite the loss, India continue to hold an unassailable 3-1 lead in the five-match series.

The fifth and final match will be played on Sunday at the Greenfield Stadium in Thiruvananthapuram.

**CB/BAIG/NET/0414**

**SHUKLA :: DIVYA MP-I 29.01.2026**

**MEDARAM JATARA**

The historic Medaram Sammakka-Saralamma Maha Jatara, often hailed as the "Kumbh Mela of Telangana," witnessed its first significant milestone yesterday evening as Goddess Saralamma arrived at the sacred platforms (Gaddelu). Amidst a wave of spiritual fervor and traditional rituals, the goddess was brought from Kannepalli to Medaram, marking the official commencement of the tribal festival's core events.

The proceedings began at the Kannepalli temple with intricate tribal rituals performed by the traditional priests (Pujaris). Before the goddess began her journey, deities from neighboring regions, including Govindarajulu from Kondayi, were brought to the village. Following a two-hour special prayer session led by chief priest Kaka Sarayya and others, the idol of Saralamma left Kannepalli around 7:00 PM. Thousands of devotees lined the route, dancing to drumbeats and seeking blessings as the procession crossed the Jampanna Vagu stream.

**MAHESH SRINIVASA, HYDERABAD /MAIL/0620**

**SHUKLA MP-II**

**29.01.2026**

**INDIA-UAE FOOD PARTNERSHIP**

India's growing role in the global food economy and its deepening

partnership with the UAE were highlighted at the Gulfood World Economy Summit, where senior government officials and industry leaders discussed strengthening bilateral cooperation across the food and beverage sector.

Delivering the keynote address at an India-centric session, Ministry of Food Processing Industries, Secretary Avinash Joshi underscored India's emergence as a global food leader, with emphasis on value-added food processing, supply chain resilience and expanding collaboration with the UAE. He highlighted opportunities arising from rising regional demand for Indian food products and the country's focus on innovation-led growth.

A fireside chat titled "India-UAE: Building the world's most trusted food supply bridge" brought together Consul General of India in Dubai Satish Kumar Sivan, APEDA Chairman Abhishek Dev, Saleh Lootah, chairman of the food and beverage sector, and senior industry stakeholders.

**CB/VINOD KUMAR/DUBAI/MAIL/0627**

**SHUKLA** **MP-I**

**29.01.2026**

**IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast cold wave with dense fog conditions over Delhi, Haryana, Chandigarh, Himachal Pradesh and Punjab today. The IMD also predicted dense fog conditions over Bihar, Madhya Pradesh, Odisha, Rajasthan, Sub Himalayan West Bengal, Sikkim, Uttar Pradesh and Uttarakhand. Similar conditions are expected to prevail over Jammu, Kashmir, Ladakh, Gilgit, Baltistan and Muzaffarabad. The weather department also predicted a gradual fall in minimum temperatures by two to four degrees celsius over Northwest and Central India.

**BHANU/0700**